# BOARD OF INTERMEDIATE EDUCATION (TS)

## SENIOR INTER TELUGU

### MODEL PAPER

**Time: 3 hours** **Max. Marks: 100**

సూచన: ప్రశ్న పత్రం ప్రకారం వరుసక్రమంలో సమాధానాలు రాయండి.

**I. కింది పద్యాల్లో ఒకదానికి ప్రతిపదార్థ తాత్పర్యం రాయండి.** **1 × 8 = 8**

1. అది సభయే ప్రియం బెసఁగ నార్యులు నిల్వరయేని? నార్యులే
మదిఁ దలఁపంగ వారలు సమంచిత ధర్మము వల్కరేని? న
ట్టిదియును ధర్మువే తగ ఘటించిన నిక్కము లేద యేనిఁ? దాఁ
బదిలపునిక్కమే యొక నెపంబిడు చొప్పగునేని భూవరా!

2. హాలికుఁడంచునిన్ను బరి హాసముగొందఱు సేయ 'సత్కవుల్
హాలికులైననేమి గహ నాంతరసీమలఁగందమూలకౌ
ద్దాలికులైననేమి' యని దార్ఢ్యముతో దుతఁబల్కినట్టి నీ
శీలమున్నెన్నఁగాఁదరమె శిష్టజనాధిప పోతనాధిపా

**II. కిందివాటిలో ఒక ప్రశ్నకు 20 పంక్తుల్లో సమాధానం రాయండి.** **1 × 6 = 6**

1. పరమశివుడు రుజుగ్రస్తుడైనప్పుడు బెజ్జమహాదేవి తల్లడిల్లిన తీరును తెలపండి.
2. తెలుగు సాహిత్యంలో గోలకొండ కవుల సంచిక ప్రాశస్త్యాన్ని వివరించండి.

**III. కిందివాటిలో ఒక ప్రశ్నకు 20 పంక్తుల్లో సమాధానం రాయండి.** **1 × 6 = 6**

1. భాషా - చరిత్ర - సంస్కృతికి ఉన్న సంబంధాన్ని వివరించండి.
2. మాతాజీ మహారాణి, మేడం బికాజీ రుస్తుం కామా పోరాట స్ఫూర్తిని వివరించండి.

**IV. కిందివాటిలో రెండింటికి 15 పంక్తుల్లో సమాధానాలు రాయండి.** **2 × 4 = 8**

1. అగ్గిరావు పాత్రను పరిచయం చేయండి.
2. స్వాతంత్ర్య వాహిని నాటికలో పాత్రల స్వభావాన్ని రాయండి.
3. 'అహింస' గెలుపును నాటిక ద్వారా దాశరథి నిరూపించిన విధానాన్ని రాయండి.
4. రామయ్య వ్యక్తిత్వాన్ని వివరించండి.

**V. కిందివాటిలో రెండింటికి సందర్భసహిత వ్యాఖ్యలు రాయండి.** **2 × 3 = 6**

1. నీటిలో జారవిడచిన బతుకమ్మల్లా కన్పిస్తాయి
2. తుపాన్! వినాశము చేసివైచితే?
3. తల్లిపాముల నేల ధరియింపనిచ్చు
4. కులాలన్నీ మంచివే మనిషి మంచివాడైతే

**VI.** కిందివాటిలో రెండింటికి సందర్భసహిత వ్యాఖ్యలు రాయండి. **2 × 3 = 6**

1. ఈ ఇంట్లో అంతా పెత్తనం చెలాయించేవారేనే
2. ఎప్పటికీ అహింసే గెలుస్తుంది
3. మా ఊరు వైకుంఠం కంటే గొప్పది
4. వాన, వరదకు మట్టి కొట్టుకుపోతే?

**VII.** కిందివాటిలో రెండింటికి సంక్షిప్త సమాధానాలు రాయండి. **2 × 2 = 4**

1. బతుకు విషయంలో విధురుడు చెప్పిన నీతులు ఏవి?
2. రామాగౌడ్ తల్లిదండ్రులెవరు?
3. రైతు లేని రాజ్యం ఎలా ఉంటుందని కవి అన్నాడు?
4. మనిషి మంచివాడైతే కలిగే ప్రయోజనాలేమిటి?

**VIII.** కిందివాటిలో రెండింటికి సంక్షిప్త సమాధానాలు రాయండి. **2 × 2 = 4**

1. చరిత్రను గతంగా కాకుండా అనుభవంగా చెప్పడం మంచిదని రచయిత ఎందుకు అంటాడు?
2. రామస్వామి చేసిన సంఘ సంస్కరణ ఎలాంటిది?
3. మానవత అంటే ఏమిటి?
4. తెలంగాణ పదాలను తెలపండి.

**IX.** కిందివాటిలో ఆరు ప్రశ్నలకు ఒక వాక్యంలో సమాధానాలు రాయండి. **6 × 1 = 6**

1. రోగం లేకుండానే బాధపడేవారు ఎవరు?
2. చేటుకాలం దాపురించినప్పుడు మనసు ఎలా ఉంటుంది?
3. పాల్కురికి సోమన ఏ శతాబ్దానికి చెందినవారు?
4. ఆంధ్రుల సాంఘిక చరిత్రను ఎవరు రచించారు?
5. మిత్రస్మృతి ఎవరి పద్యం?
6. రైతు హలంతో ఏం చేస్తాడు?
7. జనం రైతును ఎందుకు తలచుకుంటారు?
8. పచ్చని వరహా కంటే కూడా విలువైంది?

**X.** కిందివాటిలో ఆరు ప్రశ్నలకు ఏక వాక్యంలో సమాధానాలు రాయండి. **6 × 1 = 6**

1. వాగ్భూషణమ్ భూషణమ్ ఎవరి రచన?
2. ఇరివెంటి కృష్ణమూర్తి ఏ అంశంపై డాక్టరేట్ చేశాడు?
3. రామస్వామి నెలకొల్పిన సంస్థ పేరు ఏమిటి?
4. రామస్వామి యరవాడ జైలులో ఎవరిని కలిశారు?
5. నరభోక్తలు ఎవరు?
6. ముఖ్దుం మొహియుద్దీన్ ఎవరు?
7. విప్లవమాత ఎవరు?
8. జయశ్రీ అనే సుప్రసిద్ధ పత్రికను స్థాపించింది ఎవరు?

**XI.** కిందివాటిలో ఒకదానికి లక్షణాలు తెలిపి ఉదాహరణలతో వివరించండి. **1 × 6 = 6**

1. ఉత్పలమాల
2. శార్దూలం
3. తేటగీతి

**XII.** కిందివాటిలో ఆరు ప్రశ్నలకు ఏక వాక్యంలో సమాధానాలు రాయండి. **6 × 1 = 6**

1. గురువు అంటే ఏమిటి?
2. ప్రాస నియమం అంటే ఏమిటి?
3. శార్దూలం ఎన్నో అక్షరానికి యతిస్థానం ఉంటుంది?
4. ఉపజాతి పద్యాల ప్రత్యేకత ఏమిటి?
5. నల అనేది ఏ గణం?
6. పద్యాలు ప్రధానంగా ఎన్ని రకాలు?
7. మత్తేభంలోని గణాలు వరుసగా?
8. ఆటవెలది పద్యంలోని సూర్యగణాలు ఎన్ని?

**XIII.** కిందివాటిలో ఒకదానికి లక్షణాలు రాసి ఉదాహరణలతో వివరించండి. **1 × 6 = 6**

1. చేకాను ప్రాసం
2. ఉపమాలంకారం
3. రూపకాలంకారం

**XIV.** కిందివాటిలో ఆరు ప్రశ్నలకు ఏక వాక్యంలో సమాధానాలు రాయండి. **6 × 1 = 6**

1. ఉపమాలంకారాలు ఏవి?
2. శబ్దాలంకారం అంటే ఏమిటి?
3. వృత్త్యనుప్రాసకు ఒక ఉదాహరణ తెలపండి.
4. అర్థాలంకారం అంటే ఏమిటి?
5. రూపకాలంకారానికి ఒక ఉదాహరణ రాయండి.
6. భూతాన్ని, యజ్ఞోపవీతాన్ని అనేది ఏ అలంకారం?
7. ఉపమావాచకం అంటే?
8. కరములు, కరములు ఏ అలంకారం?

**XV.** కింది విషయాన్ని 1/3వ వంతు సంక్షిప్తీకరించండి. **1 × 6 = 6**

ప్రకృతి శక్తులను స్వాధీనం చేసుకుని సర్వ మానవాళికి సౌఖ్యం చేకూర్చాలన్న మహత్వ కాంక్షతో శాస్త్రజ్ఞులు వైజ్ఞానికాన్వేషణకు, సాంకేతిక శాస్త్రాభివృద్ధికి పూనుకున్నప్పుడు మానవుడి జీవితం సుఖకరమైంది. రసవంతమైంది. దారిద్ర్యం, దుఃఖాన్ని రూపుమాపాలని, వాటి మూలాన్ని తెలుసుకోవాలని మేధావులు తపశ్చర్యకు పూనుకున్నప్పుడు, నూతన ఆర్థిక రాజకీయ సిద్ధాంతాలు మానవాళికి మార్గదర్శక సూత్రాలై పరిఢవిల్లాయి. మానవుడి సౌందర్య దర్శనకాంక్ష అతడిని గుహల నుంచి మహల్‌లోనికి లాగినట్లే, అతడిలోని స్వరం సంగీతమైంది. అతడి అనుకరణ సామర్థ్యం నృత్యమైంది. అభినయమైంది. చిత్రలేఖనమైంది. సృష్టిని తన ప్రమాణాలకు అనుగుణంగా సంస్కరించాలనుకున్నాడు మానవుడు.

**XVI.** **కింది పేర్కొన్న పదాల ఆధారంగా సంభాషణను రాయండి.** **1 × 5 = 5**

**అ)** క్రికెట్ ఆట - దెబ్బ తలగడం - నొప్పి - ఫస్ట్ ఎయిడ్ - మందులు - కాపడం - పథ్యం

**ఆ)** **కిందివాటిలో అయిదు ప్రశ్నలకు ఏకవాక్యంలో సమాధానాలు రాయండి.** **5 × 1 = 5**

1. ఎప్పుడు అనేది ఏ భాషా భాగం?
2. క్రియ అంటే ఏమిటి?
3. 'వరంగల్ పెద్ద పట్టణం' ఈ వాక్యంలో వరంగల్ ఏ భాషా భాగం?
4. 'సుప్రజ నిద్రిస్తుంది' అనే వాక్యంలో నిద్రిస్తుంది ఏ భాషా భాగం?
5. రాము కళాశాలకు వచ్చాడు. ఈ వాక్యంలో నామవాచకం ఏది?

రచయిత: ఎం. మహేశ్వర నాయుడు

www.eenadupratibha.net
www.eenadupratibha.net